# <u>పత్రికాప్రకటన</u>

స్పందన కార్యక్రమంలో అధికారులు స్పందించాలి.జె.సి-లక్ష్మీ శ.

రామచంద్రపురం,అక్టోబరు-16:ప్రజల నుండి స్పందన లో వస్తున్న విజ్ఞపనలను తప్పనిసరిగా పరిష్కరించలని జిల్లా జాయింట్ కలెక్టర్ జి.లక్ష్మీ శ అన్నారు.బుధవారం ఆయన రామచంద్రపురం ఆర్.డి.ఓ.కార్యక్రమంలో రామచంద్రపురం డివిజన్,అమలాపురం డివిజన్ ల తహసీల్దార్ల తో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ "స్పందన"కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం అతి ప్రతిష్టాత్మకంగా తీసుకుంది ఈ కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చిన విజ్ఞాపణలను పరిష్కరించబడగలిగినవి వెంటనే పరిష్కరించాలని లేనియడల ఎందుకు పరిష్కరం కాలేదు ఆ విషయం పిటిషన్ దారుకు వివరించాలని అన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి స్వయంగా స్పందన కార్యక్రమం ఏ విధంగా జరుగుతున్నది,ప్రజలు ఏ విధంగా స్పందిస్తున్నారు అన్ని పరిశీలిస్తున్నారని అధికారులు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.ఆయా మండలంలో గతంలో పేదవారికి ఇండ్లు నిర్మించుకొనేందుకు ఇచ్చిన స్థలలలో వారు ఇండ్లు నిర్మించుకోగలిగారా లేదా ఆ విషయాలు అన్నిటి పై తహసీల్దార్ల ద్వారా అడిగి తెలుసుకున్నారు.ఇంక ఆయా మండలాలలో ప్రభుత్వ స్థలాలు ఎక్కడ ఎక్కడ ఖాళీగా ఉన్నాయి,అవి ఏమైనా ఆక్రమణకు గురైనాయ వాటి పరిస్తితులగురించి తహాశీల్దార్లు ఆయన కు వివరించిరు.ప్రతి గ్రామంలో గ్రామ సభలు నిర్వహించాలని ఆ గ్రామంలో వేటిపై ప్రజలు విజ్ఞాపణలు ఇస్తున్నారు వాటిపై మీరు తీసుకోవలసిన స్పందన ఏమిటి అన్నివిశాయలు తెలియజేయాలని తెలిపారు.ఇల్లు స్థలాల పై దృష్టి పెట్టాలని పేదలకు ఇల్లు నిర్మాణానికి అనువుగా వుండే ప్రభుత్వ స్థలాలు ఉన్న యెడల వాటిని గుర్తిచాలని అన్నారు.మీకు గ్రామ వాలంటీర్ లను,సచివాలయ సిబ్బందిని కూడా ఇవ్వడం జరిగిందిని వారిని కూడా ఉపయోగించు కోవాలని అన్నారు.కార్యక్రమంలో రామచంద్రపురం ఆర్.డి.ఓ-పి.గణేష్ కుమార్,అమలాపురం ఆర్.డి.ఓ-బి.భవాని శంకర్ మరియు రెండు డివిజన్ల తహాశీల్దార్లు పాల్గొన్నారు.